అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
సోమవారం 03, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :22 | పేజీలు :05

# 9న మంత్రి పొంగులేటి రాక



- అభివృద్ధి పనులపై సమీక్షకు నిర్ణయం
- పాల్గొననున్న ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు

05

## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు



కాన్ఫరెన్స్‌లో హన్మకొండ కలెక్టర్

- రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి
- యాసంగి సాగు నీటి సరఫరా, గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్

05

# నిరంతరం పర్యవేక్షణ చేయాలి

- ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి
- జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



04



# క్రెడిట్ ఫైట్

**మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు రావటంపై ప్రధాన పార్టీల్లో మాటల యుద్ధం**

02

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవతోనే ఎయిర్ పోర్టుకు క్లియరెన్స్, అప్రూవల్ లభించిందన్న కాంగ్రెస్
- తమ ప్రభుత్వం జీఎంఆర్ నుంచి ఎన్‌ఓసీ సాధించి భూసేకరణకు రూ.205 కోట్లు ఇచ్చిందన్న ఎమ్మెల్యేలు
- బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీ, బీజేపీ చేయలేకపోయాయని విమర్శ
- ఎయిర్ పోర్ట్ ఇచ్చిన ఘనత కేంద్రంలోని మా ప్రభుత్వానిదేనన్న బీజేపీ నేతలు.. సంబరాలు
- తమ పార్టీ ఒత్తిడి వల్లే ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు వచ్చాయన్న బీఆర్ఎస్
- హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో మిఠాయిలు పంచి సంబరాలు

వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావటంపై ప్రధాన రాజకీయ పార్టీల్లో క్రెడిట్ ఫైట్ నడుస్తోంది. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు సాధించిన ఘనత తమదంటే తమదేనని బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల నడుమ మాటల యుద్ధం జరుగుతోంది. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది కేంద్రంలోని తమ ప్రభుత్వమేనని, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి వల్లే మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు లభించాయని బీజేపీ నేతలు ప్రకటించారు. కాగా తమ పార్టీ ఒత్తిడి వల్లే మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు లభించాయని బీఆర్ఎస్ పేర్కొంది. ఇదిలాఉంటే మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి క్లియరెన్స్, అప్రూవల్ రావటంపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల తీరును కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రంలో అధికారంలో ఉంది కూడా బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వమేనని, బీజేపీ, బీఆర్ఎస్ చిత్తశుద్ధి ఉంటే ఆ సమయంలోనే మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతులు వచ్చేవని విమర్శిస్తున్నారు. ఏదిఏమైనా ప్రస్తుతం వీరి క్రెడిట్ ఫైట్ ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. - అక్షరదర్బార్, వరంగల్



తగ్గేదేలే

వెహికల్ టూ వెహికల్ పద్ధతిన రేషన్ షాపులకు పీడీఎస్ రైస్ సరఫరా

అక్షర దర్బార్ లో ప్రచురితమైన కథనం..




ఆందోళన చేస్తున్న డీలర్లు..

# ఎంఎల్ఎస్ గోడౌన్ వద్ద డీలర్ల ధర్నా

- తూకంలో మోసాలు అంటూ నినాదాలు..
- కాంటా ఉంటేనే దిగుమతి చేసుకుంటామని డిమాండ్
- 'అక్షరదర్బార్' కథనానికి స్పందన

03

అక్షర దర్బార్ ఎఫెక్ట్



# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

## రాంపూర్ వద్ద ఘటన

భూపాలపల్లి మండలం రాంపూర్ సమీపంలో సోమవారం రాత్రి 7.30 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోగా మరొకరు అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గ మధ్యంలో మరణించాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం రాంపూర్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు అంబులెన్స్ లో తరలిస్తుండగా మరణించారు. మృతుల్లో మీనాజీపేటకు చెందిన రాజిరెడ్డి, లడ్డు, పంబాపూర్ గ్రామానికి చెందిన సతీష్ ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనతో మీనాజీపేట, పంబాపూర్ గ్రామాల్లో విషాదం చోటుచేసుకుంది.

-అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి

సోమవారం
03.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



# క్రెడిట్ ఫైట్

- మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు రావటంపై ప్రధాన పార్టీల్లో మాటల యుద్ధం
- ఎయిర్ పోర్ట్ ఇచ్చిన ఘనత కేంద్రంలోని మా ప్రభుత్వానిదేనన్న బీజేపీ నేతలు.. సంబరాలు
- తమ పార్టీ ఒత్తిడి వల్లే ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు వచ్చాయన్న బీఆర్ఎస్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవతోనే ఎయిర్ పోర్టుకు క్లియరెన్స్, అప్రూవల్ లభించిందన్న కాంగ్రెస్
- తమ ప్రభుత్వం జీఎంఆర్ నుంచి ఎన్ఓసీ సాధించి భూసేకరణకు రూ.205 కోట్లు ఇచ్చిందన్న ఎమ్మెల్యేలు
- బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీ, బీజేపీ చేయలేకపోయాయని విమర్శ
- హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో మిఠాయిలు పంచి సంబరాలు

అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావటంపై ప్రధాన రాజకీయ పార్టీల్లో క్రెడిట్ ఫైట్ నడుస్తోంది. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు సాధించిన ఘనత తమదంటే తమదేనని బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల నడుమ మాటల యుద్ధం జరుగుతోంది. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది కేంద్రంలోని తమ ప్రభుత్వమేనని, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి వల్లే మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు లభించాయని బీజేపీ నేతలు ప్రకటించారు. అంతేకాదు రెండు రోజుల క్రితం మామునూరు ఎయిర్ పోర్ట్ ప్రతిపాదిత స్థలం వద్ద కమలనాధులు తమ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించారు. కాగా తమ పార్టీ ఒత్తిడి వల్లే మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు లభించాయని బీఆర్ఎస్ పేర్కొంది. ఆ పార్టీ ముఖ్య నేతలు బి వినోద్ కుమార్, దాస్యం వినయ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, టి రవీందర్ రావు, చల్లా ధర్మారెడ్డి తదితరులు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పునర్విభజన సమయంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం లాంటివి విభజన చట్టంలో పొందుపరిచేలా చేసి వీటన్నింటికీ కనెక్టివిటీ ఉండాలనే ఉద్దేశంతో మామునూరు విమానాశ్రయాన్ని ప్రతిపాదించింది కేసీఆర్ అన్నారు.

## - గత అక్టోబర్ లో ఎన్ఓసీ

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే 2024 అక్టోబర్ 24న జీఎంఆర్ బోర్డు మీటింగు జరిగిందని, ఆ  సమావేశం శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల లోపు మరో ఎయిర్ పోర్ట్ ఉండొద్దనే ఒప్పందాన్ని పక్కన పెట్టి మామునూరు ఎయిర్ పోర్ట్ కు ఎన్ఓసీ ఇచ్చేందుకు నిర్ణయించిందని చెప్పారు. ఆ తర్వాత మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం తమ ప్రభుత్వం రూ.205 కోట్లు మంజూరు చేసిందని, ఈ మేరకు భూసేకరణ జరపాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ గత నవంబర్ 17న ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ప్రధాన అడ్డంకులు తొలగిపోయినందున మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి క్లియరెన్స్, అప్రూవల్ ఇచ్చిందని చెప్పారు. మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణంతో వరంగల్ పర్యాటకంగా అభివృద్ధి చెందనుందని, పరిశ్రమలు వస్తాయని, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. నిన్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి గత ప్రభుత్వం సహకరించలేదని పేర్కొనటాన్ని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రస్తావించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతోనే ఎయిర్ పోర్టు

### జిల్లా హస్తం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు

ఇదిలాఉంటే మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి క్లియరెన్స్, అప్రూవల్ రావటంపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల తీరును కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రంలో అధికారంలో ఉంది కూడా బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వమేనని, బీజేపీ, బీఆర్ఎస్ చిత్తశుద్ధి ఉంటే ఆ సమయంలోనే మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతులు వచ్చేవని విమర్శిస్తున్నారు. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ సారయ్య, కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, బి ప్రభాకర్ రెడ్డి తదితరులు తమ పార్టీ శ్రేణులతో కలిసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడార. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ సారయ్య, కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ నేతల తీరును తూర్పారపట్టారు. పదేళ్లు రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే ఉందని, ఆ పదేళ్ల కాలంలో మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కృషి చేయని బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఇప్పుడు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించగానే అవి తమ వల్లే వచ్చాయని చెబుతుండటం సిగ్గుచేటని తీవ్ర స్థాయిలో విరుచుటపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు దీటుగా వరంగల్ ను అభివృద్ధి చేయాలనే పట్టుదలతో ఉన్నారని, అందులో భాగంగా వరంగల్ సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో మామునూరు 1980లో మూతపడిన మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్రం నుంచి అనుమతులు సాధించిందని తెలిపారు.



## స్కానింగ్ సెంటర్లలో అధికారుల తనిఖీ

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్లను స్పెషల్ డ్రైవ్  పీసీపీఎన్డీ కమిటీ మెంబర్స్ సోమవారం తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ ఆర్ డయాగ్నస్టిక్స్, లక్ష్మి డయాగ్నస్టిక్స్, కిరణ్ హాస్పిటల్, యోధ హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్ నందు  స్కానింగ్ కేంద్రాలను పరిశీలించామని,డిసెంబర్ , జనవరి, ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశామని, స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులకు లింగనిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించామని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే జైలు శిక్ష,పదివేల రూపాయల జరిమానా వేస్తామని హెచ్చరించినట్లు జిల్లా వైద్యాధిక శాఖ అధికారి పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలో 9 స్కానింగ్ సెంటర్లు ఉండగా, 5 సెంటర్లను సోమవారం తనిఖీ నిర్వహించామని, మిగిలినవి మంగళవారం నిర్వహిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్  తెలిపారు.  నిర్దేశించినటువంటి ఫార్మేట్ లో వీరి  డేటాను పొందుపరిచి ఆన్లైన్లో సబ్మిట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి  డాక్టర్ మధుసూదన్, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి,  ఉమెన్ తాసిల్దార్ శ్వేత, ఉమెన్ పోలీస్ ఆఫీసర్ శ్రీలత, సఖి కన్సల్టెంట్ గాయత్రి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్కానింగ్ సెంటర్లలో వెల్లడి అయిన లోపాలను సరి చేసుకోవడానికి వారికి సమయం ఇస్తామని, లోపాల వివరాలను అన్ని స్కానింగ్ సెంటర్లు తనిఖీ పూర్తి అయిన తర్వాత  వెల్లడిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అక్షర దర్బార్ ప్రతినిధికి తెలియజేశారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ నకు అర్హత సాధించిన అక్షయ

అక్షర దర్బార్,నర్సంపేట : నర్సంపేట మండలంలోని మహేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని పోగుల అక్షయ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కి అర్హత సాధించింది. ఎనిమిదో తరగతి చదువుతున్న అక్షయ స్కాలర్ షిప్ కోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం స్వరూప తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రతీ ఏటా రూ.12వేలు నగదును ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్జున్ సాగర్, వేణు బాబు, శ్రీలత, రాజేశ్వరి, రమేష్, రేఖ, శ్రీలత, కరుణాకర్ పాల్గొన్నారు.



# 67 మందికి పీనల్ రెంట్ కట్

**అక్షర దర్బార్ ఎఫెక్ట్**

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి సంస్థ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు వ్యక్తులకు అద్దెకిచ్చిన 67 మంది సింగరేణి ఉద్యోగులకు పీనల్ రెంట్ ను సింగరేణి యాజమాన్యం కట్ చేసింది. ఉద్యోగులకు కేటాయించిన క్వార్టర్స్ ను కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇచ్చారు. బదిలీ అయిన ఉద్యోగులు సైతం క్వార్టర్లను సంస్థకు అప్పగించకుండా తమ ఆధీనంలోనే ఉంచుకున్నారు. ఈ విషయమై కొద్ది రోజుల క్రితం అక్షర దర్బార్ పత్రికలో వరుస కథనాలు వచ్చిన విషయం విధితమే. ఈ కథనాలకు భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించారు. ఇందులో భాగంగా ప్రత్యేక బృందాలతో తనిఖీ నిర్వహించారు. ఇప్పటివరకు ఏరియాలోని రామప్ప కాలనీలో 938 క్వార్టర్లను, యైటింక్లయిన్ కాలనీలో 840 క్వార్టర్లను తనిఖీని పూర్తి చేయించారు. పై రెండు సముదాయాలలో సంస్థ కేటాయించిన క్వార్టర్ లను భూపాలపల్లి ఏరియాలో ప్రస్తుతం పని చేస్తున్న 67 మంది సింగరేణి ఉద్యోగులు ప్రైవేట్ వారికి తమ క్వార్టర్స్ ను అద్దెకు ఇచ్చారు. పై 67 మంది సింగరేణి ఉద్యోగులకు ఫిబ్రవరి నెల వేతనంలో రూ.1500 చొప్పున పీనల్ రెంట్ ను సింగరేణి యాజమాన్యం కట్ చేసింది. దీనిపై భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి కాపూరి మారుతిని అక్షర దర్బార్ ప్రతినిధి సంప్రదించగా భూపాలపల్లి ఏరియాలో 67 మంది సింగరేణి ఉద్యోగులకు పీనల్ రెంట్ ను సింగరేణి యాజమాన్యం కట్ చేసిన మాట వాస్తవమేనని తెలిపారు.



# మానుకోట రైల్వే స్టేషన్ ను సందర్శించిన ఎమ్మెల్యే

- రైల్వే అధికారులకు పలు సూచనలు, సలహాలు,
- నాలుగో నంబర్ ప్లాట్ ఫాం నిర్మించాలని సూచన
- రైల్వేస్టేషన్లో వసతుల కల్పనపై ఆరా..

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ లో కొత్తగా వేస్తున్న మూడో రైల్వే లైన్ కు నాలుగో నంబర్ ప్లాట్ ఫాం నిర్మించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ రైల్వే అధికారులను కోరారు. సోమవారం రైల్వే మూడో లైన్ నిర్మాణ పనుల పర్యవేక్షణలో భాగంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ రోజూ వేలాది మంది ప్రయాణికులు, లక్షలాది రూపాయల ఆదాయంతో అత్యంత రద్దీగా ఉన్న స్టేషన్లో పూర్తిస్థాయి మౌళికవసతులు కల్పన అత్యవసరం అని అన్నారు. భవిష్యత్ లో మరిన్ని రైళ్లు ఆగే విధంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, రామరాజు, చలమల్ల నారాయణ, మదన్ గోపాల్, నర్సింహా రావు, వీరు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎస్ గోదాముల వద్ద

# డీలర్ల ధర్నా

- తూకంలో మోసాలు అంటూ నినాదాలు
- కాంటా ఉంటేనే దిగుమతి చేసుకుంటామని డిమాండ్
- అక్షర దర్బార్ కథనానికి స్పందన



ధర్నా చేస్తున్న రేషన్ డీలర్లు

అక్షర దర్బార్, పరకాల : పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ దగ్గర మోసాలు జరుగుతున్నాయని అక్షర దర్బార్ పత్రిక ముందే తెలిపిన విషయం పాఠకులకు విధితమే. అక్షర దర్బార్ కథనానికి పరకాల, శాయంపేట, నడికూడ, ఆత్మకూరు, కమలాపూర్ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, డీలర్లు సోమవారం పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో డీలర్లు మాట్లాడుతూ ప్రతి బస్తా గోదాంలో తూకం వేసి తమకు పంపించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎం ఎల్ ఎస్ పాయింట్ ఇంచార్జ్ పెడచెవిన పెడుతున్నారని పేర్కొన్నారు. ఆయన గోడౌన్లో బస్తాన్ తూకం వేస్తే 52 కిలోలు వస్తుందని, బయట తూకం వేస్తే వేరే విధంగా వస్తుంది. లారీ తూకం వేసి అందులో బస్తా 50 కిలోలు ఉంటుందని అంచనాకు వచ్చి మిగిలిన బస్తాలను కిందికి దింపి డీలర్లకు పంపుతున్నారని దానితో తమకు తక్కువ బియ్యం రావడంతో వినియోగదారులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న ఎం ఎల్ ఎస్ పాయింట్ ఇంచార్జ్ ఎందుకు పట్టించుకోవడంలేదని మిగిలిన బస్తాలు ఆయన ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. ప్రతి బస్తాను తూకం వేస్తేనే దిగుమతి చేసుకుంటామని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఎంఎల్ఎస్ పాయింట్ అధికారిపై పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం

# చేసుకోవాలి

**పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్**



అక్షర దర్బార్, పరకాల : 2020లో ఎల్ఆర్ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యాజమానులకు, పేపర్ల మీద గీతలు చూసి కొనుగోలు చేసి ఇబ్బందులు పడుతున్న వారికి ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు ప్రభుత్వం మార్చి 31న సదవకాశాన్ని కల్పించింది. 10% ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి మిగతావి కానీవి కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మార్చి 31 వ తేది లోపు ఎల్ఆర్ఎ స్ ఫిజు చెల్లించే వారికి ఎల్ఆర్ఎస్ రుసుములో 25% శాతం రాయితీ కూడా వస్తుందని పరకాల మున్సిపల్ కమిషనర్ సిహెచ్. వెంకటేష్ తెలిపారు.

# మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా శ్రీకుమార్



అక్షర దర్బార్, మరిపెడ : మరిపెడ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మూడు శ్రీకుమార్ , ప్రధాన కారద ర్శిగా మొగిలుగాని మహేందర్ ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా బోడ నాగేందర్, కోశాధికారిగా డాక్టర్.భాష్యర్ల శ్రీనివాస్ రాజులతో పాటు ఉపాధ్యక్షులుగా తప్పెట్ల సురేష్, బానోత్ ప్రవీణ్ నాయక్ , గండి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా బాశిపంగు వెంకన్న, చిలువేరు ఉపేందర్, సమాచార కార్యదర్శి చింత వెంకన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ శ్రీనివాస్, ఈసీ మెంబర్లుగా దేవరశెట్టి లక్ష్మీనారాయణ, పులుసు సతీష్, షేక్ యాకుబ్, ఎండి అఫ్జల్ ఖాన్, అలువాల ఉమేష్ ఎన్నికయ్యారు.

# ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న ఉద్యమకారుల సాధన కమిటీ

అక్షర దర్బార్, మహబూబాబాద్ : తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఉద్యమకారుల సాధన కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పొన్నాల యుగంధర్, ఇనుగుర్తి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం తమ జీవితాన్ని త్యాగం చేసి జైలు జీవితాన్ని అనుభవించి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న ఉద్యమకారులకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ పంపిణీ

అక్షర దర్బార్, మరిపెడ : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రాఘవ విద్యానికేతన్ 1996 – 97 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులైన కుదురుపాక రాజేందర్, రాచకొండ రామచంద్రయ్య, రేపాల యాదయ్య, చింతకుంట్ల కోటిరెడ్డి, రత్నం భాస్కర్, షేక్ జానీ, డి. ఉపేందర్, సిహెచ్. సతీష్ ల ఆధ్వర్యంలో రూ.5వేల విలువైన పదో తరగతి పరీక్షా సామాగ్రి కిట్ ను మరిపెడ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం అనంత రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా, అనిత, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, భువనేశ్వరి, శంకర్ పాల్గొన్నారు.




పరీక్ష కిట్లను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

# ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మామునూర్ విమానాశ్రయం మంజూరును హర్షిస్తూ మానుకోట బీజేపీ పట్టణ అధ్యక్షుడు వెన్నమల్ల అజయ్, రూరల్ మండల అధ్యక్షుడు బానోతు జహేందర్ ఆధ్వర్యంలో మానుకోట ముత్యాలమ్మ గుడి సెంటర్ లోపీఎం నరేంద్రమోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మణరావు, శ్యామ్ శర్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు గద్దం అశోక్, మోసంగి మురళి, ధార ఇందు భారతి, ఓర్స్ పద్మ, సంపత్ రావు, భద్రయ్య, వెన్నమల్ల సందీప్, నరేష్, బాలు, శ్యామ్, యశ్వంత్, అభి, రాము, సరోజ, హిమేందర్ పాల్గొన్నారు




# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళా సంక్షేమం



**పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్**

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణలో మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసి వారి అభివృద్ధికి కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పరకాల పట్టణంలోని 6, 7 వార్డుల్లో ఆరు గ్యారెంటీలపై కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒంటేరు రాముర్తి, చిన్నాల గోనాద్ ,బుర్ర రాజమౌళి, నల్లెల కుమార్, పసుల రమేష్, సదానందం గౌడ్, మడికొండ సంపత్ కుమార్, నల్లెల అనిల్ ,దుబాసి వెంకటస్వామి, మడికొండ శ్రీనివాస్, పబ్బ శ్రీనివాస్, సంజీవయ్య, విజయభాస్కర్, లడే శ్రీకాంత్, ఉడుత సంపత్, సతీష్ పాల్గొన్నారు.

సోమవారం
03.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



## ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, నల్లబెల్లి : మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన మాట్ల స్వామి మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి సోమవారం రూ.10 వే ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,మాలోత్ మోహన్,బత్తిని మహేష్,బేతి భరత్,స్వామి, రవి,దీక్షపతి,కళ్ళపెల్లి రాజేష్,అరుణ్,అరవిందు, రఘు,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను

# అరికట్టాలి

- నిరంతరం పర్యవేక్షణ చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ జరుపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక లభ్యత, అనుమతుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వడం, నూతన రీచ్‌లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను కఠినంగా అరికట్టేందుకు రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రవాణా జరుగు ప్రాంతాలల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఎడి జయరాజు, టిజిఎండిసి పిఓ శ్రీకాంత్, డిపిఓ నారాయణ రావు , ఇరిగేషన్ ఈ ఈలు పరశురాం, యాదగిరి, తిరుపతి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## నాగుర్లకు సన్మానం..

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ హనుమకొండ జిల్లా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన నాగూర్ల వెంకటేశ్వర్లకు పరకాల పట్టణంలోని పలువురు కలిసి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అరుణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందే వెంకటేశ్వర్లు, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏకు శంకర్, రైతులు సురావు బాబురావు తదతరులు పాల్గొన్నారు..



## మిస్టరీ హత్య కేసును చేధించిన

# పోలీస్ అధికారులకు సత్కారం

అక్షర దర్బార్, శాయంపేట : గత రెండు సంవత్సరాలుగా మిస్టరీగా మిగిలిపోయిన కేసును చేధించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచన పరకాల ఏసీపీ సతీష్‌బాబుతో పాటు శాయంపేట సీఐ రంజిత్‌ను వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించి నగదు పురస్కారాలను అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. రెండు సంవత్సరాల క్రితం పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో జరిగిన ఓ వృద్ధురాలి హత్యకేసులో నిందితులు పట్టుకొవడంలో ఎలాంటి క్లూస్ పరకాల పోలీసులకు లభించకపోవడంతో పాటు పరకాల పోలీస్ స్టేషన్ పలువురు ఇన్స్‌స్పెక్టర్లు పలుమార్లు బదిలీ కావడంతో ఈ కేసు ఓ మిస్టరీగా నిలిచిపోవడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును శాయంపేట సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రంజిత్ అప్పంగించడం జరిగింది. దీనితో పరకాల ఏసిపి పర్యవేక్షణలో ఈ హత్య కేసు దర్యాప్తు చేపట్టిన రంజిత్ కొద్ది రోజుల్లోనే హత్యకు గురైంది శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామస్తురాలిగా గుర్తించడంతో పాటు బంగారు అభరణాల కోసం




నగదు పురస్కారం అందజేస్తున్న సీపీ ఝా

అదే గ్రామానికి చెందిన ఇంటి రాజిరెడ్డి హత్యకు గురైన వృద్ధురాలిని తీసుకవెళ్ళి ధర్మారం గ్రామ శివారులో దారుణంగా హత్య చేసినట్లుగా దర్యాప్తులో తెలింది. హత్యకు పాల్పడిన రాజిరెడ్డిని గత నెలలో పరకాల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కార్యక్రమములో డీసీపీ రవీందర్ ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ పర్శ కొమురయ్య కుటుంబాన్ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు మచ్చ రవీందర్, చంద కుమారస్వామి, వెంకన్న, నాగిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్య ధర్మారెడ్డి

## దుగ్గొండి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పాలన

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. హెచ్‌ఎంగా కక్కెర్ల సంజన, పీఈటీగా పులిచేరు జోసెఫ్, ఉపాధ్యాయులుగా కక్కెర్ల తరుణ్, కాగితాల రిషి, యాదగిరి, హిమవర్షిని, ఈదునూరు లక్కీ, ముత్యాల ఆశిష్, ఆడెపు నిహారిక, ఏ.వెంకటేష్ వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్‌ఎం శ్రీనివాస్ బహుమతులు అందజేశారు.



## వైభవంగా ధ్వజస్తంభాల ప్రతిష్టాపన

### పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : చిట్యాల మండలం ఒడితల గ్రామంలో మూడు రోజుల నుండి శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం, శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం , బద్ది పోచమ్మ తల్లి దేవాలయాలల్లో ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. సోమవారం వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒడితల గ్రామంలోని కాకతీయుల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్సార్

కాలం నాటి పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గురుకులాలు విజ్ఞాన భాండాగారాలు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

అక్షర దర్బార్ ఆత్మకూర్ : గురుకుల విద్యాలయాలు విజ్ఞాన బండాగారాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ లోని పెద్దాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహంలో అన్యువల్ డే సెలబ్రేషన్ వేడుకలకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఆస్తులు పిల్లలే అని తల్లిదండ్రుల ఆశయాలకు పునాదులు మీరే అని వారి ఆశయాలకనుగుణంగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

బీరం సుధాకర్ రెడ్డి, పరికరాల వాసు, పర్వతగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పలకరింపు యాత్ర

## బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండలం సాధనపల్లి గ్రామంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో పల్లె పలకరింపు యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ 6 గ్యారంటీలు, 420 మోసపూరిత హామీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు కొమ్ముల శివ తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాధన పల్లి గ్రామ నాయకులు జంగ సమ్మయ్య, ఆవుల పాపయ్య, సాదు శ్రీను కుమార్, కుతాటి రమేష్ పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి నమిత బాజీ అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముగ్గురు మృతి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి మండలం రాంపూర్ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మండలంలోని రాంపూర్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్ లపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తిని అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. మృతి చెందిన వారిలో మీనాజీపేటకు చెందిన రవీందర్ రెడ్డి, నర్సింహారెడ్డి (లడ్డూ), పంబాపూర్ గ్రామానికి చెందిన సతీష్ ఉన్నారు.

# ఉత్కంఠగా 'ఎమ్మెల్సీ' ఓట్ల లెక్కింపు

- మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఏ అభ్యర్థికి రాని మెజారిటీ
- ఫలితాలపై అభ్యర్థుల్లో గుబులు
- కొనసాగుతున్న రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు
- ఎలిమినేషన్ ప్రక్రియ మొదలు



అక్షరదర్బార్, వరంగల్ : రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతుంది. ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ చోటుచేసుకుంది. వరంగల్– నల్గొండ– ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ, కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మూడు ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం ప్రారంభమైంది. వరంగల్– నల్గొండ– ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నల్గొండ, కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీల ఎన్నికల ఓట్ల లెక్కింపు కరీంనగర్ లో జరుగుతుంది. ప్రధానంగా మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో విజేతలు ఎవరనేది తేలకపోవడంతో ఫలితాల వెల్లడి ఆలస్యం అవుతుంది. వరంగల్– నల్గొండ– ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో పోలైన మొత్తం ఓట్లు 24,135 కాగా.. 494 ఓట్లు చెల్లలేదు. చెల్లిన 23,641 ఓట్లలో 11,822 ఓట్లు దక్కిన అభ్యర్థిని విజయం వరించనుంది. ఓట్ల లెక్కింపులో మొదటి ప్రాధాన్యతలో గెలుపునకు అవసరమైన ఓట్లు అభ్యర్థుల్లో ఎవరికి రాకపోవడం వల్ల రెండవ ప్రాధాన్యత ద్వారా ఓట్ల లెక్కింపును అధికారులు చేపట్టారు. అభ్యర్థుల ఎలిమినేషన్ ప్రక్రియ నడుస్తుంది. కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులోనూ ఇదే పరిస్థితి.

# పంచాయతీ కార్మికురాలపై దాడి

- బాధితురాలకు న్యాయం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

అక్షర దర్బార్/కేసముద్రం : పంచాయతీ కార్మికురాలిపై దాడి చేసి గాయపరిచిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు అనుబంధ మున్సిపాలిటీ కార్మికుల మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో సోమవారం నాడు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్,మండల కార్యదర్శి జల్లె జయరాజ్ మాట్లాడుతూ... కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కొమ్ము యాదమ్మ పై దాడి జరగడం బాధాకరమన్నారు.దళిత వాడలో విధులు నిర్వహిస్తున్న యాదమ్మ పై చెప్పుతో దాడి చేయడం సభ్య సమాజం సిగ్గుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు వీధి వీధి తిరుగుతూ వాడలను శుభ్రపరుస్తారని తెలిపారు. అలాంటి వారిపై దాడులు జరగడం దుర్మార్గమన్నారు.యాదమ్మ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగారపు యాకమ్మ, కుమారస్వామి,రాజు,శంకర్,కృష్ణ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# 9న మంత్రి పొంగులేటి రాక

- అభివృద్ధి పనులపై సమీక్షకు నిర్ణయం
- పాల్గొననున్న ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు

అక్షరదర్బార్, హనుమకొండ : ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పనులపై ఈనెల 9న హనుమకొండలో సమీక్ష సమావేశం జరగనుందని తెలిసింది. జిల్లా ఇంఛార్జి మంత్రి అయిన రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండలో జరిగే ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొననున్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించిన నేపథ్యంలో భూసేకరణపై ఈ సమావేశంలో ప్రధానంగా సమీక్ష జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన 253 ఎకరాల భూ సేకరణ కోసం ప్రభుత్వం రూ.205 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో భూసేకరణ ప్రక్రియను అధికార యంత్రాంగం చేపట్టింది. అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా భూసేకరణ కోసం రైతులకు నచ్చ చెప్పే పనిలో ఉన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈ భూ సేకరణ పూర్తి చేసి సాధ్యమైనంత త్వరలో మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనుల కోసం అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. వరంగల్ మహానగరం పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, భద్రకాళి చెరువు, ఇతర అభివృద్ధి పనులపై కూడా ఈ సమావేశంలో సమీక్ష జరగనుందని తెలిసింది. ఈ నెల రెండవ వారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నందున వరంగల్ భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన నిధులను బడ్జెట్ లో కేటాయించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. వరంగల్ లో 9న జరిగే సమీక్ష సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్లవారి 10న ఢిల్లీకి వెళ్తారని, మామునూరు ఎయిర్ పోర్ట్ భూసేకరణ ప్రోగ్రెస్ ను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తారని సోమవారం హనుమకొండలోని డీసీసీ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు వెల్లడించారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు

- రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు
- రిజర్వాయర్ల నుంచి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి
- యాసంగి సాగు నీటి సరఫరా, గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

అక్షరదర్బార్, హనుమకొండ; చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సీఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.

భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు.

## విద్యుత్ సరఫరాలో లోటు రావొద్దు

ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, దేవాదుల సీఈ అశోక్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915